
(సమగ్ర తెలుగు డిజిటల్ దినపత్రిక)

# ప్రజావేదిక

PRAJA VEDIKA TELUGU DAILY




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 4 సంచిక : 233 (కాంప్లిమెంటరీ కాపీ) ఎడిటర్:వెంకన్న 02-06 - 2026 పేజీలు : 6 Digital Edition




## సీబీఎస్ఈ జవాబుపత్రాలు ఫోన్లతో స్కానింగ్

**రాహుల్‌గాంధీ సంచలన ఆరోపణలు**

న్యూఢిల్లీ, జూన్ 1: సీబీఎసఈ జవాబు పత్రాలను మొబైల్ ఫోన్లతో స్కానింగ్ చేశారని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ సోమవారం సంచలన ఆరోపణలు చేశారు. 2లో

## 6న భారత్‌కు 'కాక్రోచ్' అధినేత

**ఢిల్లీలో 'నీట్' నిరసనల్లో పాల్గొంటానన్న అభిజీత్ దీప్కే**



న్యూఢిల్లీ, జూన్ 1: కాక్రోచ్ జనతాపార్టీ(సీజేపీ) వ్యవస్థాపక నేత అభిజీత్‌దీప్కే భారత్‌కు వస్తున్నారు. నీట్ పరీక్షాపత్రాల లీకేజీకి వ్యతిరేకంగా ప్రత్యక్ష పోరాటంలోకి దిగుతానని, కేంద్ర విద్యామంత్రి ధరేంద్ర ప్రధాన్ రాజీనామా కోరుతూ ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద శాంతియుత ఆందోళన కార్యక్రమాన్ని ఈ నెల 6న ప్రారంభిస్తానని ప్రకటించారు. ఈ మేరకు 'ఎక్స్'లో, పీటీఐ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు వివరాలు వెల్లడించారు. 2లో



## ఆదివాసీలందరికీ

# ఇందిరమ్మ ఇండ్లు

**ఏడాదిలో లక్ష ఇండ్లకు గృహప్రవేశాలు చేసుకున్నాం**

**గుడిసెలు లేని గూడేలే లక్ష్యం**

**ఐటీడీఏ ప్రాంతాల్లో ?అదనంగా 21 వేల ఇండ్లు**

**సెప్టెంబర్ 17న మరో ?లక్ష ఇండ్ల గృహప్రవేశం**

**కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా కొరారి**

**గ్రామంలో పైలాన్ ఆవిష్కరణలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**రెండో విడత ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం**

కాగజ్‌నగర్/ఆసిఫాబాద్

"ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను అభివృద్ధిలో ముందుకు నడిపించాలన్నదే మా ప్రయత్నం. ఇక్కడ గిరిజన, ఆదివాసీ బిడ్డలు ఆత్మగౌరవంతో తలెత్తుకునేలా చేయాలనేదే మా ఆలోచన. పేదలకు పక్కా ఇండ్లు ఇవ్వాలని అడవి బిడ్డలు వచ్చి నన్ను కోరారు. వెంటనే నియోజకవర్గానికి 3500 ఇండ్లతో పాటు ఐటీడీఏ ప్రాంతాల్లో అదనంగా 21 వేల ఇండ్లు మంజూరు చేశాం. 2లో



## ఎల్పీజీ ధరల మోత

**వాణిజ్య సిలిండర్‌పై రూ.42 పెంపు**

**ఐదు కిలోల ఎఫ్‌టీఎల్ సిలిండర్‌పై రూ.11 వడ్డన**

**దేశ ప్రజలకు మోడీ సర్కారు మరో షాక్**

**అంతర్జాతీయ చమురు సంక్షోభం పేరుతో సామాన్యుడిపై భారం**

న్యూఢిల్లీ : కేంద్రంలోని మోడీ సర్కారు ఒకటో తారీఖున దేశ ప్రజలకు మరోసారి షాకిచ్చింది. దేశంలో ఎల్పీజీ ధరలు మళ్లీ పెంచింది. ప్రభుత్వ రంగ చమురు సంస్థ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ) 19 కిలోల వాణిజ్య సిలిండర్ ధరను రూ.42 పెంచింది. దీంతో ఢిల్లీలో ఒక సిలిండర్ ధర రూ.3,113.50కు చేరింది. 2లో



## రాయదుర్గంలో రియల్ భూమ్.. ఎకరానికి రూ.204 కోట్లు!

టీజీఐఐసీ ఈ-వేలంలో 5.09 ఎకరాలు దక్కించుకున్న వంశీరామ్ బిల్డర్స్
ఈ ఒక్క అమ్మకంతో ప్రభుత్వానికి సుమారు రూ.1,040 కోట్ల ఆదాయం
ఇటీవలి రెండు వేలాలతో కలిపి ఖజానాకు చేరిన రూ.2,500 కోట్లు
హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో మరోసారి రికార్డుల మోత మోగింది. 2లో

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సం సందర్భంగా పోలీసులకు పతకాలు

**విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ చీఫ్‌కు సర్వోన్నత పోలీసు పతకం**

**భద్రాద్రి కొత్తగూడెం రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ రవి, చెర్ల సీఐ రాజులకు శౌర్య పతకాలు**

**16 మందికి మహోన్నత సేవా పతకాలు** 2లో



## టాప్-10లో ముగ్గురు మనోళ్లే!

**తెలంగాణ టాపర్‌గా మోహిత్ శేఖర్ శుక్లా**

**టాప్-3 ర్యాంకులు కైవసం చేసుకున్న ఢిల్లీ జోన్**

**బిహార్ కుర్రాడికి ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్**

**అమ్మాయిల్లో టాపర్‌గా ఆరోహి దేశ్‌పాండే**

**దేశవ్యాప్తంగా 56,880 మందికి ఐఐటీ అర్హత**

న్యూఢిల్లీ, జూన్ 1: దేశంలోని అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఐఐటీల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్‌డ్ 2026 ఫలితాలు విడుదల అయ్యాయి. ఐఐటీ రూర్కీ సోమవారం ఉదయం ఈ ఫలితాలను విడుదల చేసింది. 2లో



**ఈ ప్రదేశాల నుంచి చూస్తే ఆకాశంలో అన్నీ కనిపిస్తాయి!**

ప్రపంచ జనాభాలో 80 శాతం మంది కాంతి కాలుష్యం ఉన్నచోట నివాసం
నక్షత్ర వీక్షణకు స్వర్ణ ప్రమాణంగా నిలుస్తున్న చిలీలోని అటకామా ఎడారి
ఎత్తైన ప్రదేశాలు, పొడి గాలి, కాంతి కాలుష్యం లేకపోవడం ఈ ప్రాంతాల ప్రత్యేకత
అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, ఆఫ్రికాలలోనూ ఖగోళ వీక్షణకు కీలక ప్రాంతాలు
లక్షలాది నక్షత్రాలతో నిండిన పాలపుంతను చూసే అద్భుత అవకాశం



## స్నేహం పేరుతో జరిగే నేరాలను ఉపేక్షించం..

# యూపీ సీఎం యోగిఆదిత్యనాథ్

**ఘజియాబాద్ హత్య ఘటనపై స్పందించిన సీఎం యోగి**

**స్నేహం ముసుగులో నేరాలకు పాల్పడితే సహించబోమని హెచ్చరిక**

**మోటార్‌సైకిల్ వివాదంలో సూర్య చౌహాన్ అనే యువకుడి హత్య**

**నిందితులు, మృతుడు స్నేహితులని పోలీసుల వెల్లడి**

స్నేహం లేదా మరే ఇతర వ్యక్తిగత సంబంధాల ముసుగులో జరిగే నేరాలను రాష్ట్ర ప్రభుత్వం ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోదని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్రంగా హెచ్చరించారు. 2లో

## ఆదివాసీలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

ఏడాదిలో లక్ష ఇండ్లకు గృహప్రవేశాలు చేసుకున్నాం
గుడిసెలు లేని గూడేలే లక్ష్యం
ఐటీడీఏ ప్రాంతాల్లో ?అదనంగా 21 వేల ఇండ్లు
సెప్టెంబర్ 17న మరో ?లక్ష ఇండ్ల గృహప్రవేశం
కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా కొరారి గ్రామంలో పైలాన్ ఆవిష్కరణలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
రెండో విడత ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం

కాగజ్‌నగర్/ఆసిఫాబాద్

"ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను అభివృద్ధిలో ముందుకు నడిపించాలన్నదే మా ప్రయత్నం. ఇక్కడ గిరిజన, ఆదివాసీ బిడ్డలు ఆత్మగౌరవంతో తలెత్తుకునేలా చేయాలనేదే మా ఆలోచన. పేదలకు పక్కా ఇండ్లు ఇవ్వాలని అడవి బిడ్డలు వచ్చి నన్ను కోరారు. వెంటనే నియోజకవర్గానికి 3500 ఇండ్లతో పాటు ఐటీడీఏ ప్రాంతాల్లో అదనంగా 21 వేల ఇండ్లు మంజూరు చేశాం. గుడిసెలు లేని ఆదిలాబాద్ జిల్లాను నేను చూడదలచుకున్నా. ఇండ్లు లేని వారి లిస్టు తయారు చేసి మాకు ఇవ్వండి. ఇండ్లు ఇచ్చే బాధ్యత మాది. పార్టీలతో సంబంధం లేకుండా ప్రతి గిరిజన గూడేల్లో ఇండ్లు మంజూరు చేస్తాం. ఆదిలాబాద్ జిల్లాలోని గూడేల్లో ఒక్క గుడిసె కూడా కనిపించొద్దు.. గూడేల్లో అవసరమైన ఇండ్లు మంజూరు చేయాలని అధికారులను ఆదేశిస్తున్నా. ఇందిరమ్మ బిల్లుల విడుదలలో ఒక్క రోజు కూడా జాప్యం చేయలేదు. ఏడాదిలో లక్ష ఇందిరమ్మ ఇండ్లకు గృహ ప్రవేశాలు చేసుకున్నాం. 2026 సెప్టెంబరు 17న మరో లక్ష ఇండ్లకు గృహ ప్రవేశం చేసేందుకు ఏర్పాట్లు చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఆదేశిస్తున్నా. రెండో విడతలో భాగంగా మరో 2.50 లక్షల ఇండ్లకు శ్రీకారం చుట్టాం" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కొముురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో సోమవారం ప్రజా పాలన- ప్రగతి బాట బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. అంతకుముందు కొరారి గ్రామంలో పైలాన్‌ను ఆవిష్కరించి రెండో విడత ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం చుట్టారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, జూపల్లి కృష్ణారావు, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు, మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధి కారులు, లబ్దిదారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల సామూహిక గృహప్రవేశాలు చేపట్టారు.

అనంతరం జరిగిన సభలో రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. తమ ప్రభుత్వంలో మొట్టమొదటి ప్రాధాన్యత ఆదిలాబాద్‌కు ఇస్తామని పీసీసీ అధ్యక్షుడిగా ఆనాడే చెప్పానని, ఆదివాసీ గూడేలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తమ ప్రభుత్వం భావించిందని అన్నారు. రాష్ట్రంలో మంజూరు చేసిన 4.50 లక్షల ఇండ్లతోపాటు గూడేల కోసం అదనంగా ఇండ్లు మంజూరు చేశామన్నారు. గూడేల కోసం ప్రత్యేకంగా 21 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, ఈ ఏడాదిలో రాష్ట్రంలో లక్ష మంది ఇందిరమ్మ ఇండ్లు కట్టుకున్నామని అన్నారు. వచ్చే ఏడాది ఇదే తారీఖున అన్ని గూడేల్లో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభిం చుకుని పండుగ చేసుకుందామన్నారు. గూడేల్లో ఇండ్లు లేని పేదలను గుర్తించేందుకు ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని మంత్రి పొంగులేటికి సూచిస్తున్నామని తెలిపారు. పాత ఇందిరమ్మ ఇండ్లకు గోడలు బాగున్నా పైకప్పు పాడై కొందరు ఇబ్బందులు పడుతున్నారని, అలాంటి వారికి స్లాబ్ వేసు కునేందుకు అదనంగా నిధులు మంజూరు చేస్తామన్నారు. ఈ సభకు మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు అధ్యక్షత వహించారు.

### రూ.112.14 కోట్ల పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఆసిఫాబాద్ జిల్లాలో పర్యటించిన సీఎం రేవంత్‌రెడ్డి ముందుగా రూ.112.14 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. విద్యుత్ మౌలిక సదుపాయాలు, సౌర విద్యుత్ ప్రాజెక్టుతోపాటు ఆసిఫాబాద్‌లో మున్సిపల్ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. కౌటాలలో కెవి సబ్ స్టేషన్‌ను ప్రారంభించారు. చింతలమనేపల్లి, గుడ్లబోరి, సిర్‌పూర్ కాగజ్ నగర్ లోని కాపువాడలో, సిర్పూర్(టి) మండలం చింతకుంటలో, కాగజ్‌నగర్ మండలం అంకుషాపూర్‌లో కెవి సబ్ స్టేషన్లకు శంకుస్థాపన చేశారు. రెబ్బెన మండలం నంబాల గ్రామంలో సోలార్ పవర్ ప్లాంట్ కు శంకుస్థాపన చేశారు. ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో, కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

## సీబీఎస్‌ఈ జవాబుపత్రాలు ఫోన్లతో స్కానింగ్

రాహుల్‌గాంధీ సంచలన ఆరోపణలు

న్యూఢిల్లీ, జూన్ 1: సీబీఎ?సఈ జవాబు పత్రాలను మొబైల్ ఫోన్లతో స్కానింగ్ చేశారని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ సోమవారం సంచలన ఆరోపణలు చేశారు. టెండర్ నిబంధనలు తుంగలో తొక్కి ఓ ప్రైవేట్ సంస్థకు లబ్ధి చేకూర్చేందుకే కేంద్ర ప్రభుత్వం, సీబీఎ?సఈ బోర్డు కలిసి విద్యార్థుల జీవితాలతో ఆటలాడాయని ధ్వజమెత్తారు. సీబీఎ?సఈ ఓఎ?సఎం ప్రక్రియలో లోపాలను ఎత్తిచూపిన పలువురు 12వ తరగతి విద్యార్థులతో ఆయన భేటీ అయిన వీడియోను ఆయన ఎక్స్‌లో పంచుకున్నారు. 2025 మేలో సీబీఎ?సఈ జారీ చేసిన టెండర్ నిబంధనల ప్రకారం.. జవాబుపత్రాలను ఆటోమేటిక్ రోబోటిక్ స్కానర్లను మాత్రమే వాడాలని, 300డీపీఐ స్పష్టతతో స్కాన్ చేయాలని స్పష్టమైన నిబంధనలు పెట్టారని గుర్తుచేశారని ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. కానీ, ఆగస్టులో విడుదల చేసిన సవరించిన టెండర్‌లో.. ఆ నిబంధలన్నింటినీ గుట్టుచప్పుడు కాకుండా తొలగించారని మండిపడ్డారు. కాంట్రాక్ట్ దక్కించుకున్న కోఎంప్ట్ ఎడ్యుకేట్ సంస్థ ఎలాంటి ప్రొఫెషనల్ స్కానర్లు వాడకుండా, సాధారణ మొబైల్ ఫోన్ల ద్వారా జవాబుపత్రాలను ఫోటోలు తీసి కాపీ చేసిందని అన్నారు. అందువల్లే జవాబు పత్రాలు మసకగా, మడతపడి కనిపించాయని.. పేజీలు గల్లంతవ్వడం వంటి తీవ్రమైన సమస్యలు తలెత్తాయని మండిపడ్డారు. ఇవన్నీ సాంకేతిక సమస్యలు కావనీ, సదరు సంస్థ కోసం టెండర్ నిబంధనలు మార్చినప్పుడే రాసిపెట్టిన ఫలితాలని, ఇదొక పక్కా ఫ్రాడ్ అని రాహుల్‌గాంధీ ఆరోపించారు. దేశ ప్రధానికి మన్ కీ బాత్‌తో మామిడిపండ్ల గురించి సమయం ఉంటుంది కానీ, 18.5లక్షల విద్యార్థుల భవితవ్యం గురించి మాట్లాడడానికి తీరిక లేదని విమర్శించారు. వ్యవస్థలో అవినీతి, లోపాలు పెరిగిపోయాయని ఆరోపిస్తూ.. 'జేబు దొంగలతో జాగ్రత్త.. ఇప్పుడు వాళ్లు సీబీఎ?సఈ కార్యాలయంలోనే తిష్ట వేశారు' అంటూ రాహుల్‌గాంధీ ఘాటుగా విమర్శించారు. బోర్డు చేసిన తప్పుల వల్ల నష్టపోయిన విద్యార్థుల నుంచి భారీగా వసూలు చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. డిజిటల్ స్కానింగ్ కాపీ కోసం సబ్జెక్టుకు రూ. 100, మార్కుల లెక్కింపునకు పేపర్‌కు రూ. 100, రీవ్యాల్యుయేషన్ కోసం ప్రతి ప్రశ్నకు రూ. 25 వసూలు చేస్తున్న వైనాన్ని ఎండగట్టారు. జవాబుపత్రాన్ని సరిగ్గా దిద్దించుకోవడానికి ఒక్కో విద్యార్థి దాదాపు రూ.2వేల వరకు ఖర్చు చేయాల్సి వస్తోందని వివరించారు. దేశవ్యాప్తంగా 4లక్షల మంది పునఃసమీక్ష కోసం దరఖాస్తు చేసుకున్నారంటే దీనిద్వారా సీబీఎస్‌ఈ ఎంత ఆదాయాన్ని ఆర్జిస్తుందో ఊహించుకోవచ్చన్నారు. 'తప్పు సీబీఎ?సఈది.. శిక్ష విద్యార్థికి.. లాభం మాత్రం ప్రభుత్వానిది' అని ఎద్దేవా చేశారు.

## ఎల్పీజీ ధరల మోత

వాణిజ్య సిలిండర్‌పై రూ.42 పెంపు
ఐదు కిలోల ఎఫ్‌టీఎల్ సిలిండర్‌పై రూ.11 వడ్డన
దేశ ప్రజలకు మోడీ సర్కారు మరో షాక్
అంతర్జాతీయ చమురు సంక్ష?భం పేరుతో సామాన్యుడిపై భారం

న్యూఢిల్లీ : కేంద్రంలోని మోడీ సర్కారు ఒకటో తారీఖున దేశ ప్రజలకు మరోసారి షాకిచ్చింది. దేశంలో ఎల్పీజీ ధరలు మళ్లీ పెంచింది. ప్రభుత్వ రంగ చమురు సంస్థ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ) 19 కిలోల వాణిజ్య సిలిండర్ ధరను రూ.42 పెంచింది. దీంతో ఢిల్లీలో ఒక సిలిండర్ ధర రూ.3,113.50కు చేరింది. అలాగే ఐదు కిలోల ఫ్రీ ట్రేడ్ ఎల్పీజీ సిలిండర్‌పై కూడా రూ.11 పెరిగి.. ధర రూ.821.50కు ఎగబాకింది. పెరిగిన ధరల ప్రభావాన్ని వ్యాపార సంస్థలు, చిన్న హోటళ్లు, రెస్టారెంట్లు, టీ దుకాణాలు, హాస్టళ్ల వంటి వాణిజ్య వినియోగదారులు నేరుగా ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఈ అదనపు భారం చివరకు వినియోగదారుల పైనే పడే అవకాశం ఉంది. ఇప్పటికే దేశంలో పెరిగిన నిత్యావసర ధరలతో ఆర్థికంగా పెను భారాన్ని మోస్తున్న సామాన్యుడికి.. గ్యాస్ ధరల వరుస వడ్డనలు మరింత షాక్ ఇస్తున్నాయి.

?ప్రధాన నగరాల్లో ధరలు ఇలా..

దేశవ్యాప్తంగా ప్రధాన నగరాల్లో కమర్షియలు సిలిండర్ ధరలు ఒక్కోలా ఉన్నాయి. పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతా లో రూ.53.50 పెంపు అమల్లోకి రావడంతో ధర రూ.3,255.50కు ఎగబాకింది. ఇక తెలంగాణలోని హైదరాబాద్‌లో వాణిజ్య సిలిండ ర్‌పై రూ.52 పెరిగి.. దాని ధర రూ.3,315కు చేరుకుంది. పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో వీటి ధరలు రూ.3,251.50, విశాఖపట్నంలో రూ.3,146.50కి ఎగబాకాయి. ?అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు పెరగడం, పశ్చిమాసియాలో యుద్ధ ఉద్రిక్తతలు తీవ్రమవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు చమురు సంస్థలు చెప్తున్నాయి. ఇజ్రాయిల్-ఇరాన్ ఘర్షణలు, హోర్ముజ్ జలసంధి ద్వారా చమురు రవాణాపై ఆంక్ష?లు ప్రపంచ ఇంధన మార్కెట్‌ను కుదిపేస్తున్నాయి. ఫలితంగా బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 93 డాలర్లకు పైగా చేరింది. భారత్ తన చమురు అవసరాల్లో సుమారు 88 శాతం దిగుమతుల పైనే ఆధారపడుతోంది. ఈ నేపథ్యంలో మోడీ సర్కారు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోని కారణంగా అంతర్జాతీయ ధరల పెరుగుదల దేశీయ మార్కెట్‌పై తీవ్ర ప్రభావం చూపుతోందని విశ్లేషకులు చెప్తున్నారు.?మోడీ సర్కారు వైఫల్యం.. ప్రజలపై భారం

ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో ముందు చూపుతో వ్యవహరించాల్సిన మోడీ సర్కారు అటు వైపుగా ఆలోచనలు చేయలేదన్న విమర్శలు ఉన్నాయి. ఇంధన ధరల విషయంలో కేంద్ర ప్రభుత్వం దీర్ఘకాలిక వ్యూహం రూపొందించడంలో విఫలమైందని విమర్శలు సర్వత్రా వ్యక్తమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు తగ్గినప్పుడు దాని ప్రయోజనాన్ని వినియోగదారులకు అందించని మోడీ సర్కారు... ధరలు పెరిగిన ప్రతీసారీ ప్రజలపై భారం మోపుతోందని ప్రతిపక్ష?లు ఆరోపిస్తున్నాయి. ముఖ్యంగా చిరువ్యాపారులు, వలస కార్మికులు వినియోగించే 5 కిలోల సిలిండర్ ధర పెంపు సామాన్య వర్గాలపై మరింత ఒత్తిడి తీసుకువస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. యుద్ధాలు, అంతర్జాతీయ సంక్ష?భాలు, దిగుమతి ఆధారిత ఇంధన విధానం, ప్రభుత్వానికి ఒక ప్రణాళిక లేకపోవడం వంటి కారణాలతో దేశ ప్రజలు మళ్లీ ధరల భారాన్ని మోయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు.?

## టాప్-10లో ముగ్గురు మనోళ్లే!

ఈ ఏడాది ఫలితాల్లో ఐఐటీ ఢిల్లీ జోన్ అద్భుతమైన ప్రతిభ కనబరిచి టాప్-3 ర్యాంకులను సొంతం చేసుకుంది. బిహార్‌లోని గయ ప్రాంతానికి చెందిన శుభమ్ కుమార్ 360కి గాను 330 మార్కులు సాధించి ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ కైవసం చేసుకున్నారు. కేవలం ఒక్క మార్కు తేడాతో గురుగ్రామ్‌కు చెందిన కబీర్ చిల్లార్ (329) రెండో స్థానంలో నిలవగా, జతిన్ చాహర్ (319) మూడో ర్యాంకును దక్కించుకున్నారు. ఇక అమ్మాయిల విభాగంలో ఐఐటీ ఢిల్లీ జోన్‌కే చెం దిన ఆరోహి దేశ్‌పాండే 280 మార్కులతో జాతీయ స్థాయిలో టాపర్‌గా నిలిచారు. ఆమె కామన్ ర్యాంక్ లిస్టులో 77వ స్థానాన్ని దక్కించుకోవడం గమనార్హం. ఈ ఫలితాల్లో తెలుగు విద్యార్థులు కూడా సత్తాచాటారు. జాతీయ స్థాయి టాప్-10 ర్యాంకుల్లో ముగ్గురు తెలుగు విద్యార్థులు నిలిచి రికార్డు సృష్టించారు. హైదరాబాద్‌కు చెందిన మోహిత్ శేఖర్ శుక్లా 319 మార్కులతో ఆల్ ఇండియా 4వ ర్యాంకు సాధించి తెలంగాణ, ఐఐటీ మద్రాస్ జోన్ టాపర్‌గా నిలిచారు. కూచి సందీప్ 5వ ర్యాంక్, మెడిశెట్టి నాగ సహర్ష 9వ ర్యాంకు సాధించారు. అలాగే, కామారెడ్డికి చెందిన తోట సాయి వినీల్ అనే విద్యార్థి ఆలిండియా స్థాయి లో 24వ ర్యాంకు సాధించాడు. సాయికి ఈడబ్ల్యూఎస్ కోటాలో రెండో ర్యాంక్ వచ్చింది. ఇక, కామారెడ్డి జిల్లా గాంధారి మండలానికి చెందిన బర్మావత్ కార్తీ క్ అనే విద్యార్థికి జనరల్ కేటగిరీలో 3500వ ర్యాంకు, ఎస్టీ కేటగిరీలో 20వ ర్యాంకు వచ్చిందని కుటుంబసభ్యులు తెలిపారు. రంగారెడ్డి జిల్లా కొత్తూర్ తండాకు చెందిన పాత్లావత్ గౌతమ్ అనే విద్యార్థికి ఎస్టీ కేటగిరీలో 73వ ర్యాంకు వచ్చినట్టు కుటుంబసభ్యులు చెప్పారు. వీరితో పాటు ఏపీలోని పల్నాడు జిల్లా నూజెండ్ల మండలం సాయినగర్ గ్రామానికి చెందిన బిజ్జం వెంకట చంద్రశేఖర్ రెడ్డి 38వ ర్యాంకు, విజయనగరం జిల్లా బొబ్బిలికి చెందిన కాతా హిమకర్ ఓపెన్ కేటగిరీలో 40వ ర్యాంకు కైవసం చేసుకున్నారు.

జోన్ల వారీగా చూస్తే ఐఐటీ మద్రాస్ జోన్ తన హవాను చాటుకుంటూ అత్యధికంగా 14,294 మంది విద్యార్థులను క్వాలిఫై చేసింది. ఆ తర్వాతి స్థానాల్లో ఐఐటీ బాంబే, ఐఐటీ ఢిల్లీ జోన్లు నిలిచాయి. మే 17న దేశవ్యాప్తంగా జరిగిన ఈ పరీక్షకు మొత్తం 1,87,389 మంది రిజిస్టర్ చేసుకోగా, 1,79,694 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 56,880 మంది విద్యార్థులు ఐఐటీ సీట్ల పోటీకి అర్హత సాధించారు. ఉత్తీర్ణులైన వారిలో 46,773 మంది పురుషులు ఉండగా, 10,107 మంది మహిళా అభ్యర్థులు ఉన్నారు. ఈ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులకు ఐఐటీలు, ఎన్ఐటీలతో పాటు దేశంలోని ఇతర ప్రముఖ ఇంజనీరింగ్ కాలేజీల్లో సీట్ల కేటాయింపు కోసం జాయింట్ సీట్ అలొకేషన్ అ?థారిటీ (జోసా) త్వరలోనే కౌన్సెలింగ్ ప్రక్రియను ప్రారంభించనుంది. కాగా, సోషల్ మీడియాకు పూర్తిగా దూరంగా ఉండడమే తమను విజయతీరాలకు చేర్చిందని టాప్ ర్యాంకర్లు శుభమ్ కుమార్, కబీర్ చిల్లార్ తెలిపారు.

## 6న భారత్‌కు 'కాక్రోచ్' అధినేత

ఢిల్లీలో 'నీట్' నిరసనల్లో పాల్గొంటానన్న అభిజీత్ దీప్కే

న్యూఢిల్లీ, జూన్ 1: కాక్రోచ్ జనతాపార్టీ(సీజేపీ) వ్యవస్థాపక నేత అభిజీత్‌దీప్కే భారత్‌కు వస్తున్నారు. నీట్ పరీక్షాపత్రాల లీకేజీకి వ్యతిరేకంగా ప్రత్యక్ష పోరాటంలోకి దిగుతానని, కేంద్ర విద్యామంత్రి ధరేంద్ర ప్రధాన్ రాజీనామా కోరుతూ ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద శాంతియుత ఆందోళన కార్యక్రమాన్ని ఈ నెల 6న ప్రారంభిస్తానని ప్రకటించారు. ఈ మేరకు 'ఎక్స్'లో, పీటీఐ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు వివరాలు వెల్లడించారు. అభిజీత్ ప్రస్తుతం అమెరికాలోని బోస్టన్‌లో ఉన్నారు. నీట్ లీకేజీ వ్యవహారంపై ఆయన మాట్లాడుతూ.. "ఇంత పెద్ద తప్పు జరిగిన తర్వాత కూడా కేంద్ర మంత్రి వైదొలగకపోతే దేశంలో జవాబుదారీతనం లేనట్టే. నీట్ లీకేజీకి వ్యతిరేకంగా పలు ప్రాంతాల్లో జరుగుతున్న ఉద్యమాలకు మా పార్టీ మద్దతుగా నిలుస్తుంది. రాజ్యాంగబద్ధంగా ఒక్కటయ్యేందుకు, శాంతియుతంగా నిరసన గళం వినిపించేందుకు ఇదే సరైన సమయం" అని పేర్కొన్నారు. జంతర్‌మంతర్ వద్ద తమ కార్యక్రమానికి పోలీసుల అనుమతిని ముందే కోరామని, శాంతియుత నిరసనలను దేశంలోని ప్రజాస్వామిక వ్యవస్థలు అనుమతిస్తాయనే నమ్మకం తనకు ఉందని చెప్పారు. తాను భారత్‌కు చేరుకున్న వెంటనే విమానాశ్రయంలోనే అరెస్టు చేసే అవకాశం ఉందని దీప్కే తెలిపారు.

## స్నేహం పేరుతో జరిగే నేరాలను ఉపేక్షించం: యూపీ సీఎం యోగిఆదిత్యనాథ్

ఘజియాబాద్ హత్య ఘటనపై స్పందించిన సీఎం యోగి
స్నేహం ముసుగులో నేరాలకు పాల్పడితే సహించబోమని హెచ్చరిక
మోటార్‌సైకిల్ వివాదంలో సూర్య చౌహాన్ అనే యువకుడి హత్య
నిందితులు, మృతుడు స్నేహితులని పోలీసుల వెల్లడి

స్నేహం లేదా మరే ఇతర వ్యక్తిగత సంబంధాల ముసుగులో జరిగే నేరాలను రాష్ట్ర ప్రభుత్వం ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోదని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్రంగా హెచ్చరించారు. ఘజియాబాద్‌లో ఇటీవల జరిగిన సూర్య చౌహాన్ హత్య ఘటనపై ఆయన తీవ్రంగా స్పందించారు.

ఒక బహిరంగ కార్యక్రమంలో మాట్లాడుతూ, ఘజియాబాద్‌లో జరిగిన ఘటన సమాజానికి ఆందోళన కలిగించే విషయమని యోగి అన్నారు. స్నేహితుడిలా నటిస్తూ ఒక వ్యక్తి ప్రాణాలు తీయడం కేవలం నేరమే కాదు, అది పెద్ద ద్రోహమని అన్నారు. ఇలాంటి కేసుల్లో చట్టం తన పని తాను చేసుకుపోతుందని స్పష్టం చేశారు. దోషులకు ఎలాంటి ఉపశమనం లభించదని ఆయన అన్నారు. తప్పుడు మార్గాల్లో వెళుతున్న పిల్లలను సక్రమమార్గంలో మళ్లించలేని తల్లిదండ్రులు పెద్ద తప్పు చేస్తున్నట్లే అన్నారు.

ఏం జరిగింది?

బక్రీద్ రోజున సూర్య చౌహాన్ (19) హత్యకు గురైన విషయం తెలిసిందే. బైక్ నడిపే విషయంలో తగాదా తలెత్తడంతో స్నేహితులే అతడిని హత్య చేశారని పోలీసులు తెలిపారు. ఘజియాబాద్‌లోని ఖోడా ప్రాంతంలోని నవనీత్ విహార్ కాలనీలో ఈ దారుణం చోటుచేసుకుంది. మే 28న స్థానికంగా నివసించే సూర్య చౌహాన్‌పై కొందరు కత్తితో దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన అతడిని మొదట స్థానిక ఆసుపత్రికి, ఆ తర్వాత మెరుగైన చికిత్స కోసం నోయిడాలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సూర్య ప్రాణాలు కోల్పోయాడు.

మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఐదుగురిపై కేసు నమోదు చేశారు. మోటార్‌సైకిల్ నడిపే విషయంలో మొదలైన చిన్న వివాదం పెద్దదిగా మారి, హింసాత్మక ఘర్షణకు దారితీసిందని, ఈ క్రమంలోనే సూర్య చౌహాన్‌పై కత్తితో దాడి చేశారని పోలీసులు తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న అసద్ పోలీస్ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందాడు. మిగిలిన వారిని పోలీసులు అంతకుముందే అరెస్టు చేశారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సం సందర్భంగా పోలీసులకు పతకాలు

విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ చీఫ్‌కు సర్వోన్నత పోలీసు పతకం
భద్రాద్రి కొత్తగూడెం రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ రవి, చెర్ల సీఐ రాజులకు శౌర్య పతకాలు

16 మందికి మహోన్నత సేవా పతకాలు

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా, ఉత్తమ సేవలు అందించిన 632 మంది పోలీసులు, అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం పతకాలను ప్రకటించింది. ఈ మేరకు ఈరోజు వారి పేర్లను ప్రకటించింది. విశిష్ఠ, అత్యుత్తమ మరియు ఉత్తమ సేవలకు గుర్తింపుగా, పోలీస్, విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్, అవినీతి నిరోధక బ్యూరో, ప్రత్యేక రక్షణ దళం, అగ్నిమాపక సేవల విభాగాలకు చెందిన సిబ్బందిని వివిధ పతకాలకు ఎంపిక చేశారు.

తెలంగాణ రాష్ట్ర విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ చీఫ్ ప్రతాప్‌కు సీఎం సర్వోన్నత పోలీసు పతకం దక్కింది. భద్రాద్రి కొత్తగూడెం రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ రవి, చెర్ల సీఐ రాజులకు తెలంగాణ పోలీస్ శౌర్య పతకాలను ప్రకటించారు. ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్ సంపత్, గ్రేహౌండ్స్‌లోని మరో ఏడుగురిని శౌర్య పతకాలు వరించాయి. 16 మందికి మహోన్నత సేవా పతకాలు, 94 మందికి ఉత్తమ సేవా పతకాలు, 50 మంది కఠిన సేవా పతకాలు, మరో 461 మంది సేవా పతకాలు అందుకోనున్నారు.

## రాయదుర్గంలో రియల్ భూమ్.. ఎకరానికి రూ.204 కోట్లు!

రాయదుర్గంలోని సర్వే నంబర్ 83/1లో ఉన్న 5.09 ఎకరాల ప్లాట్‌ను టీజీఐఐసీ ఈ-వేలంలో ఉంచింది. ఇందులో ప్రముఖ నిర్మాణ సంస్థ వంశీరామ్ బిల్డర్స్ ఎకరాకు రూ.204 కోట్ల చొప్పున, మొత్తం సుమారు రూ.1,040 కోట్లకు ఈ భూమిని దక్కించుకుంది. ఈ ప్లాట్‌కు ప్రభుత్వం నిర్ణయించిన కనీస ధర ఎకరానికి రూ.139 కోట్లు కాగా, దాని కంటే 46.8 శాతం అధిక ధరకు అమ్ముడుపోవడం విశేషం.ఇటీవల ఇదే ప్రాంతంలో 6.29 ఎకరాల భూమిని గౌరా వెంచర్స్ సంస్థ ఎకరాకు రూ.237 కోట్ల చొప్పున సుమారు రూ.1,490 కోట్లకు కొనుగోలు చేసింది. తాజాగా జరిగిన వేలంతో కలిపి, ఈ రెండు ప్లాట్ల (మొత్తం 11.38 ఎకరాలు) అమ్మకం ద్వారా ప్రభుత్వానికి సుమారు రూ.2,529 కోట్ల ఆదాయం వచ్చినట్లయింది.

హైదరాబాద్ ఐటీ కారిడార్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నాలెడ్జ్ సిటీకి సమీపంలో ఉండటంతో రాయదుర్గం భూములకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. వరుసగా నమోదవుతున్న ఈ రికార్డు ధరలు హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంపై పెట్టుబడిదారులకు ఉన్న అపారమైన విశ్వాసాన్ని స్పష్టం చేస్తున్నాయి. వేలానికి అసాధారణ స్పందన లభించిందని, పోటీ తీవ్రంగా ఉండటంతోనే ఊహించిన దానికంటే ఎక్కువ ధర పలికిందని టీజీఐఐసీ అధికారులు తెలిపారు.

## వివో ఏ ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



-వి వోఏ ల 11వ రోజు రిలే దీక్షలకు
సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ సంపూర్ణ మద్దతు

తిరుమలయపాలెం 1( ప్రజా వేదిక ) న్యూస్ ప్రతినిధి కూరపాటి ఉపేందర్

వివోఏల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని 11వ రోజు రిలే నిరాహార దీక్షలకు సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర నాయకులు మందుల రాజేంద్రప్రసాద్, మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా జరుగుతున్న మండల కేంద్రంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్ష 11వ రోజును ఉద్దేశించి వారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాల బలోపేతం, మహిళా సాధికారత, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో వీవోఏలు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న వీవోఏల సేవలను ప్రభుత్వం గుర్తించాలని కోరారు.

వీవోఏ ల ను సెర్ప్ ఉద్యోగస్తులుగా అధికారికంగా గుర్తించి, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రస్తుతం పెరుగుతున్న ధరలు, జీవన వ్యయాలను దృష్టిలో ఉంచుకొని వీవోఏలకు నెలకు రూ.26,000 గౌరవ వేతనం ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు.

సుదీర్ఘకాలంగా వీవోఏలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమని విమర్శించారు. వెంటనే వారి న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, చర్చలు జరిపి పరిష్కారం చూపాలని కోరారు. వీవోఏల న్యాయమైన హక్కుల సాధన కోసం జరుగుతున్న ఈ పోరాటానికి సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ అండగా నిలుస్తుందని, ఉద్యమానికి పూర్తి సంఘీభావం తెలుపుతుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు అచ్చ ఉప్పలయ్య పుల్లయ్య పోలే పొంగు నాగయ్య మల్సూర్ సైదులు కొమరయ్య వివోఏ ల సంఘం మండల ప్రధాన కార్యదర్శి గుగ్గిళ్ళ ఉమా, పోలిశెట్టి అరుణ, మేకల కృష్ణవేణి, బొడ్డు కుసుమ,గోపోజి ఉపేంద్ర, పోలూరి విజయలక్ష్మి,మండాది కళమ్మ , గుంటి ధనలక్ష్మి, సామినేని కరుణ, గద్దల జ్యోతి, లలిత, మంజుల, రమణ మరియమ్మ శ్రీలత సువర్ణ ఉపేంద్ర పద్మ రాంబాయి రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ వర్కర్స్ వేతనాలు పెంచాలి

-ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ కు వినతిపత్రం అందజేసిన
-సిఐటియు మండల కన్వీనర్ వశ పొంగు వీరన్న



తిరుమలాయపాలెం జూన్ 1 ( ప్రజా వేదిక) న్యూస్ ప్రతినిధి కూరపాటి ఉపేందర్

తిరుమలాయపాలెం మండలం లో గ్రామపంచాయతీ వర్కర్స్ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ వశపొంగు వీరన్న మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా గ్రామపంచాయతీలో వెట్టి సాకీరు చేస్తున్నటువంటి గ్రామపంచాయతీ వరకర్లకు మాత్రము జీతాలు పెంచడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వము తమ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని 60 సంవత్సరాలు దాటిన గ్రామపంచాయతీ సిబ్బంది కుటుంబానికి వారసత్వ ఉద్యోగం ఇవ్వాలని జీవో నెంబర్ 51 ని సవరించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కారోబారు బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని వారుడిమాండ్ చేశారు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా స్కీమ్ వర్కర్లకు అన్ని రకాల కార్మికులకు వేతనాలు పెంచుతామని శుభవార్త వస్తుందని కార్మికులందరూ భావిస్తున్నారని దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వెంటనే స్కీమ్ వర్కర్లకు వేతనాలు పెంచాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఎండి పాషా ఎస్కే బషీర్ గ్రామపంచాయతీ వర్కర్స్ కొమ్ము రవి కొప్పుల రాజేష్ నేలమర్రి బాబు బంక వెంకటేశ్వర్లు చీమ నాగేష్ ధరావత్ రవి వసపొంగుగురవయ్య ఎడెల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## చిరునోముల గ్రామంలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం

బోనకల్ జూన్ 01 ప్రజావేదిక ప్రతినిధి:



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన లక్ష ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో భాగంగా బోనకల్ మండలంలోని చిరునోముల గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బోనకల్ మండల ఎంపిడిఒ రమాదేవి,ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, చిరునో ముల గ్రామ సర్పంచ్ అనుమోలు చంద్రకళ ,చిరునోముల గ్రామ శాఖ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గూడా నర్సయ్య శాస్త్రి, రావినూతల గ్రామ సర్పంచ్ బద్రునాయక్, చిరునోముల గ్రామ కార్యదర్శి శివశంకర్ లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో కలిసి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు,లబ్ధిదారులు మాట్లాడుతూ, తమకు సొంత ఇంటి కలను సాకారం చేసిన తెలంగాణ ప్రభుత్వానికి, ముఖ్యంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి కృతజ్ఞతలు తెలిపారు. పేద కుటుంబాలకు గౌరవప్రదమైన నివాసాన్ని అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో ఉపయోగకరంగా ఉందని పేర్కొన్నారు... ఈ కార్యక్రమం లో బోనకల్ మండల కాంగ్రెస్ నాయకులు, చిరునోముల గ్రామ కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ దీపికల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలి.



బోనకల్ జూన్ 01 ప్రజావేదిక ప్రతినిధి:

గ్రామ దీపికల న్యాయమైన సమస్యలు కనీస వేతనం ఉద్యోగ భద్రత ఆరోగ్య భీమా సీసీలు పదోన్నతి పలు సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సిఐటియు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మధిర డివిజన్ కార్యదర్శి మరీదు పుల్లయ్య సిఐటియు బోనకల్ మండల కన్వీనర్ గూగుల్ నరేష్ మండల అధ్యక్షులు బోయినపల్లి దివ్య డిమాండ్ చేశారు. గ్రామదీపికల పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బోనకల్ మండల తాసిల్దార్ ఎదురుగా రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షకు సిఐటియు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సంఘీభావం తెలుపటం జరిగింది.అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మేము అధికారంలోకి వస్తే గ్రామ దీపికల కు కనీస వేతనం ఉద్యోగ భద్రత పలు సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్నా ఇచ్చిన హామీలు అమలు కాలేదని ఆయన విమర్శించారు. గ్రామ దీపికల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో గ్రామ దీపికల ఐక్యం చేసి పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్కే కాసిం కొత్తపల్లి నాగయ్య, కొత్తపల్లి నారాయణ,గ్రామ దీపికల మండల కార్యదర్శి దారెల్లి విజయ, కోశాధికారి ఎస్కే మేరా బి, ఉపాధ్యక్షులుగా చేబ్రోలు, ఉష, సహాయ కార్యదర్శిగా తోటపల్లి ప్రమీల, సీనియర్ నాయకులు ప్రసూనంబ బలగాని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కరివేద సుధాకర్ చేతుల మీదుగా ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవం

బోనకల్ జూన్ 01 ప్రజావేదిక ప్రతినిధి:



నారాయణపురం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు స్ఫూర్తితో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ఇందిరమ్మ ఇండ్లు" పథకం కింద మంజూరైన ఇంటి ప్రారంభోత్సవ కార్యక్రమ నారాయణపురం గ్రామంలో సోమవారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరివేద సుధాకర్ గ్రామ అధ్యక్షులు తిరుపతియ కొంగల శ్రీనివాసరావు సర్పంచ్ హాజరై, లబ్ధిదారులకు ఇంటిని ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రావు మాట్లాడుతూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆశీస్సులతో, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోంది. ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా పేదల సొంతింటి కలను నెరవేర్చి, వారి ఆత్మగౌరవాన్ని నిలబెడుతున్నాం" అని అన్నారు. గ్రామ మహిళలు, యువకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వడదెబ్బతో వ్యక్తి మృతి. పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు.

బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,జూన్ 1.బయ్యారం



గ్రామపంచాయతీ 7వ వార్డు సభ్యురాలు ఎట్టి సరీత తండ్రి బచ్చలి వెంకన్న(50) వడదెబ్బతో సోమవారం మృతి చెందారు.వారి భౌతికకాయాన్ని బయ్యారం సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్,గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు,కాంగ్రెస్ నాయకులు సందర్శించి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దినేని వెంకటేశ్వరరావు,బయ్యారం టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి,వార్డు సభ్యులు శీలం సరోజన,బట్టు ఉమాదేవి,పెద్దినేని శాంత,బానోత్ సునీత,నందగిరి భద్రయ్య,తాటి జనార్ధన్,కంకటి నారాయణ,పులి మల్లయ్య,ఆకునూరి సూర్యనారాయణ రామగిరి వెంకటేశ్వర్లు,నందిపాటి బవాణి,రిటైర్డ్ ఆర్మీ తుపాకుల సతీష్,కాసం ఉప్పల్ రెడ్డి, నిమ్మల సోమిరెడ్డి, పందిరి విద్యాసాగర్,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దిఫికలలకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, జాక్ మరియు ధర్మ సమాజ్ పార్టీ మద్దతు

తల్లాడ. జూన్ 1 ప్రజావేదిక న్యూస్



తల్లాడ మండల కేంద్రముగా గ్రామ దిఫికల కనీస గౌరవం వేతనం ఇరవై వేలు పెంచాలని గత పది రోజులుగా నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న గ్రామ దిఫికల దీక్ష శిబిరాన్ని బీసీ, ఎస్సీ,ఎస్టీ జాక్, సందర్శించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు మేడి బసవయ్య మహారాజ్ మాట్లాడుతూ తెలంగాణ లో ప్రజాపాలన పేరు తో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాలుగు వందల ఇరవై హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా కాలయాపన చేస్తూ ఓట్లు వేసి గెలిపించిన ప్రజలను మోసం చేసిందని రాబోయే రోజుల్లో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు సిద్ధంగా ఉన్నారని గ్రామ దిఫికల న్యాయమైన డిమాండ్ ను తక్షణమే పరిష్కరించాలని లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

**అదే విధంగా శివన్ మహారాజ్ మాగంటి**

మాట్లాడుతూ కమ్మ రెడ్డి రాజ్యం లో విద్య ,వైద్యం, భూమి, ఇల్లు, ఉపాధి లేక ప్రజలు కడు పేదరికంలో బతుకుతున్నారని రాజ్యాధికారం బీసీ,ఎస్సీ,ఎస్టీ ప్రజలకు రావడం ద్వారా నే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు కిన్నెర శివ. క్రిష్ణ. తాళ్ళూరి రాజా. గ్రామ దిఫికల డిమాండ్ ను ఖమ్మం జిల్లా కలెక్టర్ స్పందించి వారికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మండల ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు.

**-ఉపసర్పంచ్ గుంజ వీరస్వామి.**

**బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,జూన్ 1.**



నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జగ్గుతండా ఉపసర్పంచ్ గుంజ వీరస్వామి మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర సాధన పోరాటంలో ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలను వీరస్వామి స్మరించుకున్నారు.ఏళ్లకేళ్లుగా సాగిన తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు,ఆలోచనల మేరకు సోనియాగాంధీ రాష్ట్ర ప్రజల చిరకాల కోరికను తీర్చారని ఈ సందర్భంగా వీరస్వామి గుర్తుచేశారు.

## తెలంగాణ రాష్ట్రం అమరుల త్యాగాల ఫలితం..

**-కల్పన సునీల్ నాయక్.**

**బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,జూన్ 1.**



మండల ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ మండల నాయకురాలు అజ్మీరా కల్పన సునీల్ నాయక్ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరులను స్మరించుకొన్నారు.యువకులు,ఉద్యోగుల త్యాగాలు,కెసిఆర్ ఉద్యమ పోరాటం,నిరాహార దీక్ష ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైందని ఆమె పేర్కొన్నారు.

## బండి వెంకటేశ్వర్లు పార్థివ దేహాన్ని సందర్శించిన తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు.

**చింతకాని జూన్ 1 ప్రజా వేదిక ప్రతినిధి: వీరబాబు.**



మధిర నియోజకవర్గం లోని చింతకాని మండలం పరిధిలో తిర్లాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ సర్పంచ్ బండి రమాదేవి మామగారు బండి వెంకటేశ్వర్లు ఈరోజు తెల్లవారుజామున ఉదయం 6 గంటలకు కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ...హాస్పటల్ కుతరలించగా...చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఈ సమాచారం తెలియగానే తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు బండి వెంకటేశ్వర్లు పార్థివ దేహాన్ని సందర్శించి ఘన నివాళులు అర్పించారు, వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని,ఆ భగవంతుడు వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను. ఈ విషాద సమయంలో మీకు, మీ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో తిర్లాపురం బిఆర్ఎస్ పార్టీ గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు,తిర్లాపురం గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు. గ్రామ పెద్దలు,జిల్లా నాయకులు,మండల నాయకులు వివిధ పార్టీ నాయకులు సానుభూతిపరులు, గ్రామస్తులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు



హైదరాబాద్ జూన్ 2 ప్రజావేదిక న్యూస్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ప్రజా ప్రతినిధులకు అధికారులకు ప్రజావేదిక పాఠకులకు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

ప్రజా వేదిక న్యూస్ సీఈవో అండ్ చైర్మన్ గంజిగుంట్ల వెంకన్న,

# ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య.

బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,జూన్ 1.

బయ్యారం మండలం సంతులాల్ పోడు తండా గ్రామపంచాయతిలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లును ఎమ్మెల్యే కోరం కనకయ్య సోమవారం ప్రారంభించారు.అర్హులైన నిరుపేదలందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని, నిరుపేదలకు సొంతింటి కలను నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు.ఈ



కార్యక్రమంలో ఎంపిడిఓ దీపిక,హౌసింగ్ డిఈ రాజన్న,ఏఈ ప్రియాంక,సర్పంచ్ గుగులోత్ మణి,సీఐ రవీందర్,ఎస్ఐ ప్రశాంత్ బాబు,సెక్రటరీ కుటుంబరావు, ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# విధిరాతకు ఎదురీది ప్రిన్సిపాల్ గా పదోన్నతి

### -ముదిగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా ఎస్. మల్లిక

**ముదిగొండ జూన్ 1 ప్రజా వేదిక న్యూస్**

పట్టుదల ఉంటే సాధ్యం కానిదేది ఉండదని నిరూపించారు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మల్లిక.ఇటీవల జరిగిన ప్రమోషన్లలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ముదిగొండ ప్రిన్సిపాల్ గా పదోన్నతి పొందిన ఎస్. మల్లికను ముదిగొండ ఎంపీడీవో విజయ ఘనంగా సన్మానించారు. పుట్టుకతో అంధురాలైనప్పటికీ బ్రెయిలీ లిపి ద్వారా చదువుకొని జూనియర్ అసిస్టెంట్ గా ప్రభుత్వ ఉద్యోగం సాధించి అంచలంచలుగా ఎదుగుతూ ప్రిన్సిపాల్ గా పదోన్నతి పొందడం విద్యార్థులందరికీ స్ఫూర్తిదాయకమని చెప్పారు. ప్రభుత్వ కళాశాలలను బలోపేతం చేద్దాం...

ప్రభుత్వ కళాశాలలో క్వాలిఫైడ్



అధ్యాపకులు మరియు నాణ్యమైన విద్య లభిస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నేలకొండపల్లి అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ యన్. శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నేలకొండపల్లి నందు డాక్టరేట్ పొందిన అధ్యాపకుల చేత బోధన జరుగుతుందని మరియు అత్యాధునిక ప్రయోగశాలలు, బాలురకు మరియు బాలికలకు విడివిడిగా కళాశాల ఆవరణలోనే హాస్టల్ సదుపాయం కలదని, ఈ ప్రాంత విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా కోరారు. ముదిగొండ సర్పంచ్ ఉపేందర్ గారు నాణ్యమైన విద్యను అందిస్తున్న ప్రభుత్వ కళాశాలలు బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎంపీడీవో బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో విజయ గారిని మరియు ముదిగొండ సర్పంచ్ ఉపేందర్ ని సన్మానించడమైనది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# వాహనదారులకు బిగ్ అలర్ట్.. తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం




హైదరాబాద్ :

వాహనదారులకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత కీలకమైన సూచనలు చేసింది. ఇకపై ట్రాఫిక్ చలాన్ల సమాచారం ఎప్పటికప్పుడు పక్కాగా వాహన యజమానులకు చేరేలా రవాణా శాఖ సరికొత్త నిబంధనను తీసుకువచ్చింది. వాహన చలాన్లకు సంబంధించిన అలర్ట్స్ పొందేందుకు ప్రతి ఒక్కరూ తమ వివరాలను తక్షణమే ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేసుకోవాలని స్పష్టం చేసింది. కొత్త రూల్స్ ప్రకారం.. వాహనదారులు తమ మొబైల్ నంబర్, వాట్సాప్ నంబర్, ఈ-మెయిల్ ఐడీ వివరాలను నెల రోజుల్లోగా కేంద్ర ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్ ఝుఘ్ట్రుఅ.జూఖతీఱఝుఘ్ట్రుఅ.స్త్రశీజ.ఱఅ లో తప్పనిసరిగా అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుంది.

అయితే, నెల రోజుల గడువు ముగిసినా.. వాహన్ పోర్టల్‌లో నమోదై ఉన్న మొబైల్ నంబరు, ఈ-మెయిల్‌కు ఎస్ఎమ్ఎస్, వాట్సాప్, మెయిల్ ద్వారా పంపిన చలాన్ సంబంధిత వాహన యజమానికి అందినట్లుగానే ప్రభుత్వం పరిగణిస్తుంది. 'మాకు చలాన్ మెసేజ్ రాలేదు.. సమాచారం తెలియదు' అని భవిష్యత్తులో వాహనదారులు తప్పించుకోవడానికి వీల్లేకుండా ప్రభుత్వం ఈ లూప్‌హోల్‌కు బ్రేక్ వేసింది. చలాన్ల పెండింగ్ వసూళ్లను వేగవంతం చేయడానికి, పారదర్శకతను పెంచడానికి తెలంగాణ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.